కార్పొరేట్‌కు దీటుగా సర్కారు విద్య

నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

వెల్దుర్తి(తూప్రాన్): సర్కారు బడుల్లో పేద విద్యార్థులకు కార్పొరేట్‌కు దీటుగా నాణ్యమైన విద్య అందుతుందని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి అన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఉమ్మడి వెల్దుర్తి మండలంలోని కుకునూర్, కొప్పులపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో మన ఊరు – మన బడి పథకం కింద చేపట్టిన అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సర్కారు బడుల బలోపేతానికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని తెలిపారు. అనంతరం విద్యార్థులకు పుస్తకాలు, దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ స్వరూప, జెడ్పీటీసీ రమేశ్‌గౌడ్, సర్పంచ్‌లు ప్రీతిమహేందర్‌రెడ్డి, కనకమ్మబాల్‌రెడ్డి, ఎంపీడీఓ వెంకటలక్ష్మమ్మ, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు భూపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


తూప్రాన్‌లో మాట్లాడుతున్న గడా ప్రత్యేకాధికారి ముత్యంరెడ్డి


వెల్దుర్తి(తూప్రాన్): విద్యార్థులకు యూనిఫాం అందజేస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి


నర్సాపూర్‌రూరల్: పెద్దచింతకుంటలో..


చిలప్‌చెడ్(నర్సాపూర్): శీలాంపల్లిలో ..


చిన్నశంకరంపేట(మెదక్): మోడల్ స్కూల్‌లో..


అల్లాదుర్గంలో ..


రేగోడ్‌లో..


పెద్దశంకరంపేటలో..


చేగుంట(తూప్రాన్): మోడల్ పాఠశాలలో..


కౌడిపల్లి(నర్సాపూర్): ఉన్నత పాఠశాలలో..


టేక్మాల్(మెదక్): మండల కేంద్రంలో..


నర్సాపూర్: ఉపాధ్యాయులను సన్మానిస్తున్న కౌన్సిలరు, ప్రజలు


అల్లాదుర్గం: చేవెళ్లలో..


పాపన్నపేట(మెదక్): కుర్తివాడలో ..

క్లుప్తంగా

రేషన్ డీలర్స్ పట్టణ అధ్యక్షుడిగా మహ్మద్ అజీమ్


నూతన రేషన్‌డీలర్ల సంఘ సభ్యులు

మెదక్‌జోన్: పట్టణ రేషన్ డీలర్ సంఘం నూతన కార్యవర్గాన్ని మంగళవారం టీఎన్‌జీవో భవన్‌లో ఎన్నుకున్నారు. సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షుడు ఆనంద్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్‌లు హాజరయ్యారు. పట్టణ అధ్యక్షుడిగా మహమ్మద్ అజీమ్, గౌరవాధ్యక్షుడిగా నర్సోజి, ప్రధాన కార్యదర్శిగా కృష్ణమూర్తి, కోశాధికారిగా శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా సుజాత, ప్రకాశం సహాయ కార్యదర్శులుగా శ్రీనివాస్, నవీన్‌లను ఎన్నుకున్నారు.

పాఠశాలలో గ్యాస్ సిలిండర్ లీక్.. తప్పిన ప్రమాదం

చేగుంట(తూప్రాన్): మండలంలోని గొల్లపల్లి ప్రాథమిక పాఠశాలలో మంగళవారం ప్రమాదవశాత్తు గ్యాస్ సిలిండర్ లీక్ కాగా హెచ్‌ఎం వెంకటేశ్, సర్పంచ్ ఎల్లారెడ్డి అప్రమత్తతతో ప్రమాదం తప్పింది. గ్రామస్తుల వివరాల ప్రకారం.. పాఠశాలలో మధ్యాహ్న భోజనం వంటచేసే క్రమంలో గ్యాస్ సిలిండర్ లీకై పొగలు వ్యాపించాయి. వెంటనే హెచ్‌ఎం అప్రమత్తమై విద్యార్థులను బయటకు పంపించేశాడు. పక్కనే గ్రామ పంచాయతీ భవనంలో ఉన్న సర్పంచ్ పాఠశాలకు వచ్చి సిలిండర్‌ను వరండాలోకి తరలించగా హెచ్‌ఎం నీళ్లు చల్లి పొగలను అదుపులోకి తెచ్చారు.

'ఎమ్మెల్యే ఎక్కడ అభివృద్ధి చేశారో చూపాలి'?


మాట్లాడుతున్న శేషారెడ్డి

అల్లాదుర్గం(మెదక్): స్థానికం పేరుతో అందోల్ బీఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యే చేశారని, ఎక్కడ అభివృద్ధి చేశారని కాంగ్రెస్ మండలాధ్యక్షుడు శేషారెడ్డి ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అల్లాదుర్గంలో సబ్ డివిజన్ కార్యాలయాలకు భవనాలు లేవని, రోడ్డు విస్తరణలో కూల్చివేసిన భవనాలే దిక్కయ్యాయని అన్నారు. స్థానిక ఎమ్మెల్యేతో మండలాభివృద్ధి పూర్తిగా కుంటుపడిందన్నారు. కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు బల్‌రాం, నాయకులు సాయిరెడ్డి, మహేశ్, అభిలాశ్‌రెడ్డి, దుర్గయ్య, సదానందం, కెశ్యానాయక్, బేతయ్య, అంజగౌడ్, నర్సారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన


పనులకు శంకుస్థాపన చేస్తున్న చైర్మన్ రవీందర్‌గౌడ్

తూప్రాన్: మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డు అల్లాపూర్‌లో మంగళవారం అభివృద్ధి పనులకు మున్సిపల్ చైర్మన్ రవీందర్‌గౌడ్ శంకుస్థాపన చేశారు. గ్రామంలో రూ.42 లక్షలతో సీసీ రోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు వార్డు కౌన్సిలర్ భగవన్‌రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల శాఖ అధ్యక్షుడు బాబుల్‌రెడ్డి, నాయకులు బాలకృష్ణ, కిషన్, గోవర్దన్ పాల్గొన్నారు.

బోరు ప్రారంభం

రామాయంపేట(మెదక్): మున్సిపాలిటీలోని గురుకుల పాఠశాలలో బోరు మోటార్‌ను మంగళవారం మున్సిపల్ చైర్మన్ జితేందర్‌గౌడ్ ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఉమాదేవి, పాఠశాల ప్రిన్సిపాల్ సరళాదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'సోషల్ మీడియా కార్యకర్తలను బెదిరిస్తే ఊరుకోం'

రేగోడ్(మెదక్): సోషల్ మీడియా కార్యకర్తలను బెదిరిస్తే ఊరుకునేది లేదని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎస్. దిగంబర్ రావు హెచ్చరించారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఇటీవల సోషల్ మీడియాలో జరుగుతున్న కొన్ని పరిణామాల దృష్ట్యా అధికార పార్టీకి చెందిన కొందరు నాయకులు సోషల్ మీడియా కార్యకర్తలను బెదిరించడం సరికాదన్నారు. బీసీలందరికీ లక్ష సాయం అందజేయాలని కోరారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు మున్నూరు కిషన్ జెడ్పీటీసీ యాదగిరి, కోఆప్షన్ సభ్యుడు చోటు మియా, శ్యామ్ రావు కులకర్ణి, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు పీర్యా నాయక్, జగిర్యాల సర్పంచ్ నర్సింలు, రేగోడ్ గ్రామ అధ్యక్షుడు శంకరప్ప, నర్సింలు పాల్గొన్నారు.

టేక్మాల్(మెదక్): సోషల్ మీడియా వారియర్స్‌ను అధికార పార్టీ నాయకులు బెదిరించడం సరికాదని టేక్మాల్ ప్రెస్‌క్లబ్‌లో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు రమేశ్ మండిపడ్డారు. విలేకర్లతో మాట్లాడారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు సంగమేశ్వర్‌గౌడ్, పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

పాఠశాల భవనాన్ని మరమ్మతులు చేయాలి


నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులు, వారి తల్లిదండ్రులు

రామాయంపేట(మెదక్): శిథిలావస్థకు చేరుకున్న నార్సింగి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలకు మరమ్మతు చేయించాలని మంగళవారం విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు ఆందోళన నిర్వహించారు. ఓ వైపు జిల్లాలో విద్యా దినోత్సవం జరుగుతుండగా, మరోవైపు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆందోళన చేశారు. ఈ విషయం తెలుసుకున్న ఎస్‌ఐ నర్సింలు వారిని సముదాయించడంతో వారు నిరసన విరమించారు.

ముగ్గురు అదృశ్యం

దమ్మక్కపల్లిలో తల్లి, కుమారుడు


కుమారుడితో అనుష్క


విజయ్‌గౌడ్

తూప్రాన్: తల్లి, కుమారుడితో కలిసి అదృశ్యమైన సంఘటన మండలంలోని దమ్మక్కపల్లిలో చోటు చేసుకుంది. ఎస్‌ఐ సురేశ్‌కుమార్ మంగళవారం తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. దమ్మక్కపల్లి గ్రామానికి చెదిన చిల్ల సుధాకర్ భార్య అనుష్క(24), కుమారుడు మణిదీప్(02) ఆదివారం రాత్రి భోజనం చేసి పడుకున్నారని అన్నారు. తెల్లవారు జామున సుమారు 4 గంటల సమయంలో ఇంటి నుంచి కుమారుడితో కలిసి తన భార్య కనిపించకుండా పోయింది. చుట్టు పక్కల వెతికినా.. ఎలాంటి ఆచూకీ లభించలేదన్నారు. కాగా వివాహం జరిగిన కొత్తలో ఇంటి నుంచి చెప్పకుండా వెళ్లిందని, వర్గల్ మండలం అనంతగిరిపల్లికి చెందిన అమరేశ్‌తో కలిసి ఉండడాన్ని గుర్తించి మందలించి తీసుకువచ్చినట్లు భర్త ఫిర్యాదులో పేర్కొన్నట్లు ఎస్‌ఐ తెలిపారు. అప్పుడప్పుడు ఫోన్‌లో అతనితో మాట్లడేదని, తిరిగి తన భార్య అమరేశ్‌తో వెళ్లి ఉండవచ్చునని భర్త సుధాకర్ అనుమానం వ్యక్తం చేశాడు. దీంతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్లు ఎస్‌ఐ చెప్పారు.

కుటుంబ తగాదాలతో వ్యక్తి..

కుటుంబ తగాదాలతో వ్యక్తి అదృశ్యమైన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఎస్‌ఐ సురేశ్‌కుమార్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. శివ్వంపేట మండలం గోమారం గ్రామానికి చెందిన దొంతి విజయ్‌గౌడ్(38) అనే వ్యక్తి పట్టణంలోని శ్రీనివాస్‌నగర్‌లో సొంత ఇంటిని నిర్మించుకొని ఆటో నడుపుతూ జీవిస్తున్నాడు. ఈ నెల 17న భార్యతో గొడవపడి ఇంట్లోనే సెల్‌ఫోన్ పెట్టి వెళ్లిన వ్యక్తి మళ్లీ ఇంటికి తిరిగి రాలేదన్నారు. అప్పటి నుంచి బంధువుల వద్ద వెతికినా ఆచూకీ లభించలేదన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టామన్నారు.

సర్వర్ డౌన్‌తో దరఖాస్తుదారుల తిప్పలు


కౌడిపల్లి తహసీల్దార్ కార్యాలయం వద్ద దరఖాస్తుదారులు

కౌడిపల్లి(నర్సాపూర్): కులవృత్తులకు రూ. లక్ష సాయం కోసం దరఖాస్తు చేసుకునేందుకు లబ్ధిదారులకు ధ్రువపత్రాల నిరీక్షణ తప్పడం లేదు. మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో వందకు పైగా దరఖాస్తుదారులు నిల్చుని నిరీక్షించారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద సర్వర్‌డౌన్ కారణంగా అధికారులు రాత్రిపూట సైతం విధులు నిర్వర్తించి సర్టిఫికెట్లు ఇచ్చారు.

గోహత్య నిషేధ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలి


సీఐకి వినతిపత్రం అందజేస్తున్న వీహెచ్‌పీ, భజరంగ్‌దళ్ ప్రతినిధులు

రామాయంపేట(మెదక్): గోహత్య నిషేధ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని వీహెచ్‌పీ, భజరంగ్‌దళ్ ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు మంగళవారం స్థానిక సీఐ చంద్రశేఖర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. నిషేధాన్ని పూర్తిస్థాయిలో అమలు పర్చడానికిగాను పోలీసుల సహకారం అవసరమని వారు పేర్కొన్నారు. రెండు సంఘాల ప్రతినిధులు భాను, శ్యాం, నితిన్, ఫణీంద్ర, జితేందర్, వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

మున్నూరు కాపులకు రూ. లక్ష ఆర్థిక సాయం ఇవ్వాలి


నార్సింగి తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎంపీపీ, తదితరులు

రామాయంపేట(మెదక్): మున్నూరు కాపులకు రూ. లక్ష ఆర్థిక సాయం పథకం వర్తింపజేయాలని నార్సింగి ఎంపీపీ, సంఘం మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు సబిత విజ్ఞప్తి చేశారు. పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మంగళవారం నార్సింగి తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు రవీందర్, తోట బాగయ్య, యాదగిరి, నరేశ్, శ్రీనివాస్, భిక్షపతి, రాజు, దేవేందర్, కిషన్, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ నిరుపేద విద్యార్థికి చేయూత



పాపన్నపేట(మెదక్): పదో తరగతిలో మండల టాపర్‌గా నిలిచిన నిరుపేద విద్యార్థికి దాతలు రూ.లక్ష 54 వేల సాయాన్ని మంగళవారం అందించారు. పొడ్చన్‌పల్లి గ్రామానికి చెందిన దివ్య తల్లిదండ్రులు లేకున్నా పదోతరగతిలో మండల టాపర్‌గా నిలిచారు. విద్యార్థి ఉన్నత చదువుల కోసం గ్రామస్తులు దాతల సహకారంతో రూ.లక్ష 54వేలను సేకరించి ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి మంగళవారం పత్రాన్ని అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ కృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ విష్ణువర్ధన్‌రెడ్డి, హెచ్‌ఎం కిషన్, ఉపాధ్యాయులు, పలువురు దాతలు పాల్గొన్నారు.

◆ సన్మానం

వెల్దుర్తి(తూప్రాన్): మండలంలోని బండపోసాన్‌పల్లి గ్రామంలో నిర్వహించిన విద్యాదీవెన కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు విద్యార్థులను సన్మానించారు. జేఈఈ అడ్వాన్స్‌లో 6400 ర్యాంక్ సాధించిన మండలంలోని బండపోసాన్‌పల్లికి చెందిన సాత్విక్, పదో తరగతి ఫలితాల్లో 10 జీపీఏ సాధించి మండల టాపర్‌గా నిలిచిన శివసాయిని బండపోసాన్‌పల్లిలో ప్రజాప్రతినిధులు సత్కరించి మెమొంటోలు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ స్వరూప, జెడ్పీటీసీ రమేశ్‌గౌడ్, సర్పంచ్ నరెందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ అనంతరెడ్డి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు భూపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

◆ గ్రంథాలయం ప్రారంభం

మనోహరాబాద్(తూప్రాన్): ప్రభుత్వ పాఠశాలలను మన ఊరు – మనబడితో ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా సీఎం కేసీఆర్ తీర్చిదిద్దుతున్నాడని ఎంపీపీ నవనీత అన్నారు. మంగళవారం గ్రామాల్లో బడిబాట ర్యాలీలు నిర్వహించారు. మండలంలోని కాళ్లకల్ గ్రామంలో జరిగిన ర్యాలీలో ఎంపీపీ హాజరయ్యారు. అనంతరం కాళ్లకల్ ప్రాథమిక పాఠశాలలో గ్రంథాలయాన్ని ప్రారంభించారు. ఆయా గ్రామాల్లో సర్పంచ్‌లు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు ర్యాలీలు నిర్వహించారు కార్యక్రమంలో ఎంపీటీసీ లావణ్య, తదితరులున్నారు.

◆ మరాఠిలకు రూ.లక్ష ఆర్థిక సాయం ఇవ్వాలి

రేగోడ్(మెదక్): మరాఠ కులస్తులకు కూడా రూ.లక్ష ఆర్థిక సాయం ఇవ్వాలని ఆ సంఘం నాయకుడు, రాజేందర్ పాటిల్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన మాట్లాడారు. ప్రభుత్వం స్పందించి మరాఠీ కులస్తులను రూ.లక్ష ఆర్థిక సాయం పథకంలో చేర్చాలని కోరారు.

◆ దరఖాస్తుల ఆహ్వానం

నర్సాపూర్‌రూరల్: అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీ ప్రవేశాలకు ఆసక్తిగల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని నర్సాపూర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ దామోదర్, కోఆర్డినేటర్ నరేందర్ మంగళవారం తెలిపారు. ఇంటర్, ఓపెన్ ఇంటర్, పాలిటెక్నిక్, ఐటీఐ పాసైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని తెలిపారు. జూలై 31 వరకు దరఖాస్తులను ఆన్‌లైన్‌లో స్వీకరిస్తారన్నారు. పూర్తి సమాచారం కోసం 73829 29736, 94415 41700 నంబర్లను సంప్రదించాలన్నారు.

◆ కాంగ్రెస్‌లో చేరిక

రామాయంపేట(మెదక్): బీజేపీ మైనారిటీ మోర్చా అధ్యక్షుడు మహ్మద్ జహీరుద్దీన్ మంగళవారం కాంగ్రెస్‌లో చేరారు. ఈ మేరకు డీసీసీ అధ్యక్షుడు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి మెదక్‌లోని పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జహీరుద్దీన్ మెడలో కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

◆ కార్యకర్తలకు అండగా కాంగ్రెస్

తూప్రాన్: కార్యకర్తలకు అండగా కాంగ్రెస్ ఎల్లవేళలా అండగా ఉంటుందని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదంలో మరణించిన ఇమాంపూర్ గ్రామానికి చెందిన చెట్లపల్లి భిక్షపతి కుటుంబ సభ్యులకు మంగళవారం గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ప్రమాద బీమా రూ.2 లక్షల చెక్కును అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే కుమార్తె ఆకాంక్షరెడ్డి, భాస్కర్‌రెడ్డి శ్రీనివాసరెడ్డి, పల్లెల రవీందర్ గుప్తా, శ్రీకాంత్ రెడ్డి, సత్యనారాయణ, భూపాల్‌రెడ్డిచ స్టేషన్ సురేశ్, శశిభూషణ్‌రెడ్డి, నేత మహేందర్‌రెడ్డి, షీలా యాదగిరి, భూలింగం, ప్రశాంత్, స్వామి, అనిల్, సాయి, పోచమ్మ, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

◆ టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా ఇల్లెందుల రమేశ్

చేగుంట(తూప్రాన్): టీడీపీ దుబ్బాక నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా ఇల్లెందుల రమేశ్‌ను నియమిస్తూ నియామక పత్రం అందించినట్లు తెలిపాడు. చేగుంటలో రమేశ్ మాట్లాడుతూ.. టీటీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ మెదక్ పార్లమెంట్ పరిధిలోని దుబ్బాక నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు.

◆ ధూప దీప నైవేద్యం కోసం నిధులు మంజూరు

చిన్నశంకరంపేట(మెదక్): మండలంలోని ఎనిమిది గ్రామాల్లోని దేవాలయాల్లో ధూప దీప నైవేద్యం కోసం నిధులు మంజూరయ్యాయని బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు పట్లోరి రాజు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు నర్సయ్య, స్వామిరాజ్, ఉపసర్పంచ్ మహేశ్, మహిపాల్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు లింగారెడ్డి, చంద్రం, శేఖర్‌రెడ్డి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

మట్టి వేసుకునేందుకు అనుమతి ఇవ్వండి


అనుమతి ఇవ్వాలని తహసీల్దార్‌ను కోరుతున్న రైతులు

అల్లాదుర్గం(మెదక్): పొలాలకు వెళ్లాలంటే వర్షాకాలంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, బైక్‌లు, ట్రాక్టర్లు వెళ్లడం లేదని ముస్లాపూర్ గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. మొరం మట్టి వేసుకొని రోడ్డు వెసుకుంటే కొంత మంది అడ్డుకున్నారని ముస్లాపూర్ గ్రామస్తులు మంగళవారం తహసీల్దార్ తులసీరాంకు తమ బాధను చెప్పుకున్నారు. రోడ్డుపై మట్టి వేసుకునేందుకు అనుమతి ఇవ్వాలని వారు తహసీల్దార్‌ను వేడుకున్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. ఈ రోడ్డుపై మొరం పోస్తే పంట పొలాల వరకు వాహనాలు వెళ్తున్నాయని, ఎరువులు, పంటలు సహితం వాహనాలపై తీసుకెళ్లడానికి సులువవుతుందన్నారు. మట్టి వేసుకునేందుకు విచారణ జరిపి అనుమతి ఇవ్వాలని కోరారు.

పేదలకు సాయం చేయడం అభినందనీయం

ఎమ్మెల్యే మదన్‌రెడ్డి


గ్రామస్తులకు వాటర్‌క్యాన్‌లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

వెల్దుర్తి(తూప్రాన్): సంపాదించిన దాంట్లో ఎంతో కొంత సమాజం కోసం ఖర్చు చేయడం అభినందనీయమని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి అన్నారు. వెల్దుర్తి జెడ్పీటీసీ రమేశ్‌గౌడ్ తన తల్లిదండ్రులు సుశీల బాయి, ఈశ్వర్‌గౌడ్ జ్ఞాపకార్థం సుమారు రూ.4లక్షల వ్యయంతో కుకునూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఆయన ప్రారంభించారు. వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడమే కాకుండా గ్రామస్తులకు వాటర్ క్యాన్‌లు పంపిణీ చేయడంపై అభినందించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రమేశ్‌గౌడ్, బీఆర్‌ఎస్ జిల్లా నాయకులు నరేందర్‌రెడ్డి, మండలాధ్యక్షుడు భూపాల్‌రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ మురళి, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే


మహిళా కార్యవర్గంతో రాజిరెడ్డి, సునీతారావు

వెల్దుర్తి(తూప్రాన్): వచ్చే ఎన్నికల్లో రానున్నది కాంగ్రెస్ రాజ్యమే అని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి అన్నారు. మెదక్‌లో నిర్వహించిన ఓ కార్యక్రమంలో కౌడిపల్లి డివిజన్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా వెల్దుర్తి మండలం ఉప్పులింగాపూర్ గ్రామానికి చెందిన వసంతకిషన్, మండలాధ్యక్షురాలిగా శెట్టిపల్లికి చెందిన శ్వేతవెంకటరెడ్డిని నియమించినట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు నియామక పత్రాలను రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సునీతారావుతో కలిసి అందజేశామన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి


కస్తూర్బాగాంధీ పాఠశాల భవనాన్ని ప్రారంభిస్తున్న సునీతారెడ్డి, మదన్‌రెడ్డి

నర్సాపూర్ రూరల్: విద్యార్థులు కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతామరెడ్డి, ఎమ్మెల్యే మదన్‌రెడ్డి సూచించారు. మండలంలోని చిప్పల్‌తుర్తి కస్తూర్బా గాంధీ పాఠశాల వద్ద రూ.కోటి 35 లక్షలతో నిర్మించిన నూతన భవనాన్ని ఇద్దరు కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్యామల, ఎంఈఓ బుచ్చానాయక్, ప్రత్యేక అధికారి శ్వేత, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు జితేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కూల్‌డ్రింక్‌ను ఎక్కువ ధరకు విక్రయించినందుకు జరిమానా


జరిమానా విధిస్తున్న సిబ్బంది

మెదక్‌జోన్: మెదక్ డిపోలోని ఓ కూల్‌డ్రింగ్ షాపు యజమాని ఎక్కువ ధరకు కూల్‌డ్రింక్ విక్రయించినందుకు సదరు షాపు యజమానికి రూ. 1000 జరిమానా విధించినట్లు డిపో మేనేజర్ రవిచందర్ తెలిపారు. మంగళవారం ఓ ప్రయాణికుడు డిపోలోని కూల్‌డ్రింక్ షాపులో రూ. 20 విలువ చేసే స్ప్రైట్ కొనుగోలు చేశారు. కానీ సదరు షాపు యజమాని దానిని రూ. 25 అమ్మాడు. దీంతో సదరు ప్రయాణికుడు డీఎంకు ఫిర్యాదు చేశాడు. స్పందించిన ఆర్టీసీ సిబ్బంది సదరు షాపు యజమానికి రూ. వెయ్యి జరిమానా విధించారు.

ఘనంగా జగదాంబ, సేవాలాల్ ఆలయ ప్రథమ వార్షికోత్సవం


హోమం చేస్తున్న సర్పంచ్, తండావాసులు

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని కొత్తచెరువు తండాలో జగదాంబ, సేవాలాల్ మహారాజ్ ఆలయం ప్రథమ వార్షికోత్సవాలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజు ముంగి పూజారి దేవగిరి మహారాజ్ ఆధ్వర్యంలో ఆలయం వద్ద హోమం నిర్వహించగా సర్పంచ్ పద్మ, దూద్యనాయక్ దంపతులతో పాటు తండావాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయ పూజారులు కాట్రోత్ కిషన్, సునావత్ కిషన్, రవిమహారాజ్, చరణ్‌మహారాజ్, ఉపసర్పంచ్ మౌనిక, వార్డు సభ్యులు పూల్‌సింగ్, రాములు, మాజీ సర్పంచ్ ధర్మనాయ్, నాయకులు దశరథ్, ధన్‌సింగ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.